న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
మెదక్
సోమవారం | 13 అక్టోబర్ | 2025 | పేజీలు - 02

## ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి అమ్మవారి. - మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్.




సిద్దిపేట బ్యూరో, న్యూస్ 9అక్టోబర్ 12: సిద్దిపేట వైశ్య భవన్ లో జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ శోభ శ్రీ వారి ప్రాంతీయ సదస్సు, వివిధ సేవల్లో ఎంపికైన వారికి అవార్డు ల ప్రధానోత్సవం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవంగా భావించే వాసవి అమ్మవారి ఆశీస్సులతో సేవా కార్యక్రమాలు చేస్తున్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థకు అభినందనలు తెలిపారు. సంస్థ ఏదైనా సామాజిక సేవ లక్ష్యంగా నేడు సిద్దిపేటలో ఎన్నో ఆర్గనైజేషన్లు పనిచేస్తున్నాయన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రత్యేక గుర్తింపు దక్కించుకుందన్నారు. మానవతా కోణంలో అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొంది మూడు కోట్ల దేవతలను పూజిస్తే కలిగే ముక్తి, పుణ్యం ఒక గోవును పూజిస్తే వస్తుందంటారు. అలాంటి గోసేవ లో ఈ సంస్థ ముందున్నది. పేదల ఇళ్లలో పెళ్ళిళ్ళు జరిగితే పుస్తేమట్టెలు ఉచితంగా అందించడం మరో గొప్ప విషయని,మహిళల్లో ప్రతిభను చాటి చెప్పేలా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి వారిని ప్రోత్సహించడం, పలు సందర్భాల్లో అన్నదానాలు, బాగా చదివే విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు అందించడం ఇలా ఎన్నో ఆదర్శవంతమైన కార్యక్రమాలు చేపట్టారని, ఆర్యవైశ్యులు ఒకప్పుడు వ్యాపార రంగంలో బిజీగా ఉండేవారు కానీ నేడు సామాజిక సేవలో బిజీగాన్నారు. ఆధ్యాత్మికంగానూ ముందుంటున్నారు. అమర్నాథ్, కేదారినాథ్, అయోధ్య ప్రాంతాల్లో అన్నదానాలు నిర్వహించిన చరిత్ర మన సిద్దిపేటకు ఉండటంలో అగ్రస్థానం ఆర్యవైశ్యుల పాత్రనే ఉందన్నారు. ఈరోజుల్లో సంపాదన ఉంటే ఐశ్వర్యం కాదు, మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే నిజమైన ఐశ్వర్యమని, మన సిద్దిపేట పట్టణానికి ఎలాగైతే మాస్టర్ ప్లాన్ ఉంటుందో ఆర్యవైశ్యులు కూడా వారి జీవితాలకు ఒక మాస్టర్ ప్లాన్ ఏర్పాటు చేసుకొని ఒక లక్ష్యంతో ముందుకు వెళ్తాన్నారని, సమయాన్ని వృధా చేయరు. కుటుంబానికి, సమాజానికి తగినంత సమయం కేటాయిస్తారని, అందుకే మనకు ఓ 10 మంది దగ్గరి మిత్రులు ఉంటే అందులో ఒక ఆర్యవైశ్యుడు కూడా ఉండాలని కోరుకోవాలి. ఈ సూత్రాన్ని చాలా మంది పాటిస్తారుమానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో సామాజిక సేవలోనే వాసవి అమ్మవారి నీ స్మరించుకోవడం నిజంగా గొప్ప విషయమన్నారు. ఈ అవార్డు అందుకుంటున్న అందరికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల చేతిలో సమాచార హక్కు చట్టం వజ్రాయుధం.

**- సమాచార హక్కు చట్టం కార్యకర్తల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ మాదిగ.**



సిద్దిపేట బ్యూరో, న్యూస్ 9 అక్టోబర్ 12: సమాచార హక్కు చట్టం వల్లే ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత ఏర్పడిందని సమాచార హక్కు చట్టం కార్యకర్తల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ మాదిగ అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం అన్నారు. ఆదివారం సమాచార హక్కు దినోత్సవం సందర్భంగా, "సమాచార హక్కు కార్యకర్తల సంఘం" (రిజి. నం. 38/2022) ఆధ్వర్యంలో కర పత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా గుర్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ 2005 అక్టోబర్ 12న అమలులోకి వచ్చిన సమాచార హక్కు చట్టం (RTI) దేశ పౌరులకు ప్రభుత్వ యంత్రాంగాలకు సంబంధించిన సమాచారం పొందే పూర్తి హక్కును కల్పించిందన్నారు. ఈ చట్టం ప్రకారం, పౌరులు కోరిన సమాచారం సాధారణంగా 30 రోజుల్లోపు, అత్యవసర పరిస్థితుల్లో 48 గంటల్లోపు అందించాల్సిందిగా నియమాలు ఉన్నాయి. రికార్డులు, కంప్యూటరైజ్ డేటా, డాక్యుమెంట్లు, ఈమెయిల్స్, ప్రెస్ నోటిఫికేషన్స్, ఆర్డర్లు వంటి అన్ని విషయాలు సమాచార పరిధిలోకి వస్తాయి. ఒక మాదిరిగా, ఎలక్ట్రానిక్ డేటా కూడా ఈ చట్టం ద్వారా పొందగలుగుతారు. కొన్ని సందర్భాల్లో ప్రైవేటు సంస్థలకు సంబంధించిన సమాచారం కూడా ప్రభుత్వ యంత్రాంగాల ద్వారా పొందడం సాధ్యమవుతుందన్నారు. సమాచార హక్కు చట్టం (RTI Ac) వల్ల ప్రజలకు ప్రభుత్వ కార్యకలాపాలపై స్పష్టత వచ్చిందన్నారు. ఈ చట్టం పౌరుల హక్కులను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తోంది. అధికారులు, ప్రభుత్వం యంత్రాంగాలు తమ విధులను పారదర్శకంగా నిర్వర్తించడానికి ఈ చట్టం బలమైన సాధనంగా మారిందని పేర్కొన్నారు. ప్రజలంతా తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. RTI దరఖాస్తు వలన ప్రభుత్వంలో అవినీతి తగ్గించవచ్చని, ప్రభుత్వ పథకాలు ఎవరికీ ఎలా లబ్ధిపడుతున్నా యన్నది తెలిసే అవకాశం ఉందన్నారు. ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకుని, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి," అని పిలుపునిచ్చారు. రూరల్ హెడ్ కానిస్టేబుల్ మురళి, ఆర్టీఐ ఆర్టీఐ కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షుడు గణపురం చంద్రమౌళి, ఐక్య వేదిక అధ్యక్షుడు గుడిమల్ల సత్తయ్య, సఫారి హక్కుల సమితి అధ్యక్షుడు దప్పు చంద్రం, చింతల రవి వర్మ, జహంగీర్, గంగారం, ఆర్టీఐ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆందోళన పడొద్దు అండగా ఉంటాం.

**- గల్ఫ్ కార్మికులతో ఫోన్లో సంభాషించిన మాజీ మంత్రి హరీష్ రావు.**

సిద్దిపేట బ్యూరో : న్యూస్9 అక్టోబర్ 12: జోర్డాన్ లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి హరీశ్ రావు భరోసా కల్పించారు. ఉపాధి కోసం తెలంగాణ నుంచి వెళ్లి జోర్డాన్ లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులతో ఆదివారం ఫోన్ మాట్లాడారు. మీ సమస్యలను విదేశీ వ్యవహారాల శాఖ దృష్టికి తీసుకువెళ్ళామని, మిమ్మల్ని తెలంగాణకు రప్పించేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు. మీ ఇబ్బందులు మా దృష్టికి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. మరోవైపు బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నాయకులు, రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి, విదేశీ వ్యవహారాల శాఖ అధికారులతో మాట్లాడుతున్నారన్న హరీశ్ రావు పేర్కొన్నారు. ఎలాగైనా మిమ్మల్ని తెలంగాణకు తీసుకువచ్చే కృషి చేస్తున్నాం, అధైర్య పడవద్దని అన్నారు. ఏడాది క్రితం ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్ లో చిక్కుకున్న 12 మంది తెలంగాణ వలస కార్మికులు దేశం కాని దేశంలో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్న నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన గల్ఫ్ కార్మికులు అక్కడే ఉండి బతికేందుకు చేతిలో డబ్బులు లేక, కంపెనీ అనుమతి ఇవ్వకపోవడంతో తిరిగి స్వదేశానికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని హరీశ్ రావుకు కార్మికులు గోడు బోసుకున్నారు. ఎలాగైనా తమను తెలంగాణలో ఉన్న కుటుంబ సభ్యుల వద్దకు చేర్చాలని విన్నవించారు. ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడి ధైర్యాన్ని నింపారు.



# రేణుకా ఎల్లమ్మకి కత్తి కార్తీక ప్రత్యేక పూజలు





దుబ్బాక, న్యూస్ 9 అక్టోబర్ 12: దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలోని రేణుకా మాత (ఎల్లమ్మ ) అమ్మవారిని ఆదివారం. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ దర్శనం చేసుకుని పూలు, గాజులు చీర సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ రేణుక మాత సాక్షిగా అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరు పొంది మంచి ఉన్నతవంతమైన శిఖరాన్ని పొందాలని కోరారు. రేణుక మాత చైర్మన్ మహేష్ అమ్మవారి చిత్రపటం,లడ్డు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ కొండ యాదగిరి, ఎల్లమ్మ దేవాలయం వైస్ చైర్మన్ మల్లు గారి ప్రేమ్ కుమార్,పంజ సత్యనారాయణ, చిన్ని సంజీవరెడ్డి, రాళ్ల బండి ప్రవీణ్ కుమార్,తాళ్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.